# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 154 | పేజీలు: 5 | వెల: రూ.3/- | గురువారం 12 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


## సిక్కులను అవమానించేలా
# రాహుల్ వ్యాఖ్యలు

రాహుల్ వ్యాఖ్యలపై
సిక్కు సంఘాల ఆందోళన
వెంటనే క్షమాపణలు చెప్పాలని
పలు సంఘాల డిమాండ్
రాహుల్ ఇంటికి ర్యాలీగా వెళ్లి
ప్లకార్డులతో నిరసన




2

## ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు..
# అవినీతి భరతం పట్టాల్సిందే



### నేరస్థులకు పోలీసులంటే వణుకు పుట్టాలి

- చెరువుల ఆక్రమణదారులను జైలుకు పంపిస్తాం
- హైడ్రాపై విమర్శలను సహించేది లేదు
- మూసీ ఆక్రమణలు సమూలంగా తొలగిస్తాం
- పేదలకు మరోచోట డబుల్ ఇళ్లు ఇస్తాం
- ఈ ఏడాదిలోగా మరో 35 వేల ఉద్యోగాల భర్తీ
- పటిష్టంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్
- ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌లో సీఎం రేవంత్ ఉద్ఘాటన

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం): ప్రభుత్వ ఉద్యోగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది పూర్తి అయ్యేలోపు మరో 35 వేల ఉద్యోగాలు ఇవ్వాలని ప్రజాపాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు నెలల్లోనే 30వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు. బుధవారం తెలంగాణ అకాడమిలో ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్ఐలకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. ఈ సన్నివేశం మీతో పాటు నాకు కూడా మధుర జ్ఞాపకం అని అన్నారు. హైడ్రా పనితీరు భవిష్యత్ కార్యచరణపై ముఖ్యమంత్రి సంచలన కామెంట్స్ చేశారు. ఆక్రమణదారులను అవసరమైతే జైలుకు పంపించేందుకు కూడా వెనుకాడబోమన్నారు. ముందుగానే మేల్కొంటే మాత్రం మంచిదని సూచించారు. హైదరాబాద్‌లో జరిగిన పోలీస్ అకాడమిలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి హైడ్రాపై కొందరు ఇష్టం ..మిగతా 2లో

## 17న తెలంగాణ
# విమోచన దినోత్సవం

ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహణ.. ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వం

2



## మార్చికల్లా 4 వేల
# మెగావాట్ల ఉత్పత్తి

### భూ నిర్వాసితులకు తక్షణ పరిహారం
### ప్లాంట్ వరకు నాలుగులేన్ల రహదారి నిర్మాణం
### యాదాద్రి పవర్ ప్లాంట్ పనులపై మంత్రుల సమీక్ష

నల్లగొండ, సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం): యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని మనం గౌరవించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మహోన్నత ఆశయం కోసం వారు భూమిని త్యాగం చేశారు. ప్రాజెక్టు ప్రారంభమయ్యేలా అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దామరచర్లలోని యాదాద్రి పవర్‌ప్లాంట్ ఆయల్ సింక్రరైజేషన్ పరిశీలించిన అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. 2025 మార్చి కల్లా యాదాద్రిలో 4000 మెగావాట్ల విద్యుత్ ..మిగతా 2లో

## కశ్మీర్ ప్రజలకు
# కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలు



ప్రతి కుటుంబానికి
రూ.25 లక్షల ఆరోగ్య బీమా
మహిళా పారిశ్రామికవేత్తలకు
ఐదు లక్షల వడ్డీ లేని రుణం
ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా
ప్రతి వ్యక్తికి 11 కిలోల ధాన్యం
కశ్మీర్ పండిట్ వలసదారులకు పునరావాసం
కుటుంబంలో మహిళా పెద్దకు
నెలకు రూ.3,000

2

# సీఎం రేవంత్‌తో ఏపీ డిప్యూటీ సీఎం భేటీ


### వరద బాధితుల కోసం కోటి చెక్కు అందచేత



హైదరాబాద్, సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం): ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. బుధవారం నాడు హైదరాబాద్ వచ్చిన ఆయన.. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎంను కలిశారు. తెలంగాణ భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన వారికి అండగా నిలుస్తూ పవన్ కల్యాణ్ రూ. కోటి విరాళం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కోటి రూపాయల విరాళాన్ని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఇందుకు సంబంధించిన చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. పవన్ కల్యాణ్, రేవంత్ రెడ్డి ..మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాల్లో
# వరద నష్టంపై నివేదిక

### నివేదికను అమిత్ షాకు అందించిన శివరాజ్ సింగ్ చౌహాన్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం): తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరిం చారు. బుధవారం న్యూడిల్లీలో వరద నష్టానికి సంబంధించిన ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అందజేశారు. ఈ విషయా న్ని మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఎడ తెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో వరద నీరు పోటెత్తింది. దీంతో తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కృష్ణా జిల్లా అతలాకుతలమయ్యాయి. దీంతో ఆయా జిల్లాలోని పలు ప్రాంతా లు జల దిగ్బంధనంలో చిక్కుకున్నాయి. పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. దాంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. నేపథ్యం లో ఆయా రాష్ట్రాల్లోని ఆయా జిల్లాల్లో ఇటీవల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో సైతం ..మిగతా 2లో

## హైదరాబాద్, వరంగల్ పట్టణాలలో
# పోలీసు సైనిక్ స్కూల్స్

### పోలీస్ పిల్లలకు సైనిక్ స్కూల్ తరహాలో మంచి నాణ్యమైన విద్య: సీఎం రేవంత్ రెడ్డి




గండిపేట, సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం) రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్ పట్టణాలలో పోలీసు సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేయటానికి హైదరాబాద్ లో 50 ఎకరాల స్థలం ప్రభుత్వం కేటాయిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం గండిపేట గల రాజా బహదూర్ వెంకట్ రాంరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో 3వ దీక్షాంత్ యస్.సి సబ్ ఇన్స్పెక్టర్స్, రిజర్వ్ ఎస్సై, అసిస్టెంట్ ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్ లో సిఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... పోలీస్ పిల్లలకు కూడ సైనిక్ స్కూల్ తరహాలో మంచి నాణ్యమైన విద్యను అందించేందుకు గాను పోలీస్ సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని అందుకు కావలసిన సహాయ ..మిగతా 2లో



## ములుగులోనే
# జాతీయ గిరిజన వర్సిటీ

### రామప్ప దేవాలయానికి పెరగనున్న ప్రాధాన్యం: మంత్రి సీతక్క

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం): ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉన్న ములుగులో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. రామప్ప దేవాలయానికి గొప్ప చరిత్ర ఉందని మంత్రి సీతక్క అన్నారు. ఇవాళ ఆమె మాట్లాడుతూ.. అందుకే ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించిందని, తెలంగాణలో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ఏకైక కట్టడం రామప్ప దేవాలయమన్నారు సీతక్క. అందుకే రామప్ప కీర్తిని చాటేలా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో గడువులోపు పనులు పూర్తి చేయాలన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే చరిత్ర, ప్రజలు క్షమించరని, రామప్ప చుట్టుపక్కల ఎన్నో చారిత్రక ప్రాంతాలు, టూరిజం కేంద్రాలున్నాయన్నారు మంత్రి సీతక్క. లక్నవరం, బొగత, సమ్మక్క సారలమ్మ దేవాలయం వంటి ఎన్నో చారిత్రక ప్రాంతాలు ములుగులో ఉన్నాయని, అక్కడ కేంద్రీయ గిరిజ యూనివర్సిటీ కాబోతోందన్నారు మంత్రి సీతక్క. అందుకే రామప్ప చుట్టుపక్కల సహజత్వాన్ని కాపాడుకుంటూనే అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, ..మిగతా 2లో

## ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు..
# అవినీతి భరతం పట్టాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయని తెలిపారు. వరద లతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని అందుకే ప్రక్షాళన చేపట్టినట్టు తెలిపారు. చెరబట్టిన వారి నుంచి హైడ్రాతో చెరువులను విడిపిస్తున్నామన్నారు. అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడబోమన్నారు. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదులు కోవాలని ఆక్రమణదారులకు ఆఫర్ ఇచ్చారు. లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతామని హెచ్చరించారు. నాలాల ఆక్రమణలను నిరభ్యంతరంగా కూల్చేస్తామన్న రేవంత్... ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. మూసీ నాలాల్లో ఉన్న శాశ్వత నివాసదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. నివాసితులైన 11వేల మందిలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని భరోసా కల్పించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇకపోతే తెలంగాణ సాధించుకున్న తరువాత విద్యార్థుల్లో, ఉద్యమకారుల్లో , ప్రజల్లో ఎంతో అసంతృప్తిగా ఉందని.. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కొత్తగా నియమించి ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామన్నారు. తెలంగాణలో అవలక్షణాలతో డ్రగ్స్ బానిసలయ్యారన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. పోలీస్ ఉంటే ఉద్యోగం కాదు.. ఇది ఎమోషన్ , బాగోద్వేగం.. డ్రగ్స్ , గంజాయి, సైబర్ క్రైమ్‌పై మీరు బలంగా పని చేస్తారని మీ పై పూర్తి విశ్వాసం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణాలో పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ప్రజల కుల వృత్తులను ఆదుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. దేశ చరిత్రలోనే 18 వేల కోట్లు రూపాయలు కడుపు కట్టుకొని రైతుల అకౌంట్లలో జమ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, రుణమాఫీతో రైతన్నల కళ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. పేదల పట్ల ప్రభుత్వం మానవతా ధోరణితో వ్యవహరిస్తుందని, 11 వేల మంది బాధితులకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ పోలీస్ అకాడేమి నుండి ఈరోజు 547 సబ్ ఇన్స్‌పెక్టర్లు




పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారిలో 145 మంది మహిళా ఎస్ఐలు, 402 మంది పురుషులు ఉన్నారు. 547 లో 401 మంది సివిల్ ఎస్ఐలు ఉన్నారు. అలాగే 547లో 472 మంది గ్రాడ్యూట్స్, 75 మంది పోస్ట్ గ్రాడ్యూవెట్స్ ఉన్నారు. వీరిలో 248 మంది ఎస్ఐలకు బీ టెక్ బ్యాక్ గ్రౌండ్ ఉంది. పరేడ్ కమాండర్‌గా మహిళా ఎస్ఐ పల్లి బాగ్యశ్రీ వ్యవహరించారు. ట్రైనింగ్ పూర్తిచేసుకున్న వారిలో అత్యధికంగా 26 నుంచి ముప్పై వయసు గల అభ్యర్థులు ఉన్నారు. 283 మంది 26 నుంచి 30 సంవత్సరాల వయసు కలవారు శిక్షణ పొందారు. అలాగే 182 మంది 25 ఏళ్ళ లోపు వయసున్నవారు సబ్ ఇన్స్‌పెక్టర్లుగా శిక్షణ పొందారు. లా అండ ఆర్డర్ పరిరక్షణలో పోలీసులదే కీలక పాత్ర అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పోలీసులపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ గంజాయిపై పోలీసు సిబ్బంది ఉక్కుపాదం మోపుతున్నామన్నారని ప్రశంసించారు. ప్రజల అవసరాలు తీర్చేవిధంగా కాంగ్రెస్ ప్రజాపాలన చేస్తోందని స్పష్టం చేశారు. గత సర్కార్ హయాంలో టిఎస్ పిఎస్ సిలో లీకేజీలు జరిగాయని, నిరుద్యోగల అసంతృప్తితోనే ప్రజాపాలన వచ్చిందని రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రేవంత్ వివరించారు. టిఎస్ సిపిఎస్ పై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవని, గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి వచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు వరసగా ఇస్తున్నామని వివరించారు. ఇదే వేదికపై నుంచి పోలీసులకు వరాలు ప్రకటించారు. పోలీసుల పిల్లల కోసం రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించ బోతున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఒకటి వరంగల్‌లో రెండోది నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో 50 ఎకరాల్లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే రెండేళ్లలో హైదరాబాద్‌లో పోలీస్ స్కూల్ ప్రవేశాలు మొదలు పెట్టేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీసు ఉద్యోగమనేది బాధ్యతమాత్రమే కాదని... భావోద్వేగమని అన్నారు. తెలంగాణను పునర్నిర్మించి, భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు రేవంత్. ఏ సమస్య వచ్చినా ముందుగా అందుబాటులో ఉండేది పోలీసులేనని అందుకే వారు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. తెలంగాణను కాపాడుకునేందుకే ఖాకీ డ్రస్సులనే విశ్వాసం ప్రజలకు కల్పించాలని అన్నారు. అదే టైంలో తెలంగాణ యువతను వ్యసనాల బారిన పడేస్తున్న డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలపై ఉక్కు పాదం మోపాలని సూచించారు. అందరిని చూస్తోంటే తెలంగాణ డ్రగ్స్ రహితంగా మారుతుందన్న నమ్మకం కలుగుతోందన్నారు. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని... డ్రగ్స్ పేరు వింటేనే వెన్నులో వణుకు పుట్టాలని అన్నారు. కాస్మెటిక్ పోలీసింగ్ కాకుండా కాంక్రీట్ పోలీసింగ్ అవసరమని సిఎం రేవంత్ అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే నేరస్తులకు కాదన్నారు. తెలంగాణ అభివృద్ధిలో పోలీసుల పాత్ర చాలా ముఖ్యమన్నారు. యువత ప్రాణత్యాగంతో సాదించుకున్న తెలంగాణ తొమ్మిదేళ్లుగా అనేక సమస్యలు ఎదుర్కొందన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదని గుర్తు చేశారు. అన్నింటినీ చూసిన ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని తెలిపారు. వారి దయతో ప్రజాప్రభుత్వ ఏర్పడిందని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేసినట్టు పేర్కొన్నారు. ఒక్కో వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ వచ్చామని ఇప్పుడు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కూడా ప్రక్షాళించామన్నారు. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేసారు. తెలంగాణలో నిరుద్యోగ యువకులు ఉత్సాహంతో పరీక్షలకు సిద్ధం అవుతున్నారని ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం పెట్టుబడులు తీసుకురావడం, ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా రైతన్నలు, నేతన్నలు, గీతన్నలను ఆదుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో డిజిపితో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## మార్చికల్లా 4 వేల మెగావాట్ల ఉత్పత్తి

మొదటి పేజీ తరువాయి...

ఉత్పత్తి చేయడమే టార్గెట్‌గా పెట్టుకోవాలన్నారు. కూలీలను పెద్ద ఎత్తున తీసుకోవాలని సూచించారు. పవర్ ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా ఇతర అవసరాలకు నాలుగు లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు. దామచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ పనులపై జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో డిప్యూటీ సీఎం, మంత్రులు బుధవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూ మీటింగ్ నల్గొండ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు పవర్ ప్లాంట్ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు. వచ్చే మార్చి లోపు పవర్ ప్లాంట్ నుంచి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు మంత్రులు ఆదేశించారు.మహోన్నత ఆశయం కోసం భూమిని త్యాగం చేసి.. ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని గౌరవించాలని.. భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. ప్రాజెక్టు ప్రారంభమయ్యే లోగా అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. కూలీలను పెంచి, పవర్ ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా, ఇతర అవసరాలకు 4 లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మంత్రులు చెప్పారు.





## హైదరాబాద్, వరంగల్ పట్టణాలలో పోలీసు సైనిక్ స్కూల్స్

మొదటి పేజీ తరువాయి...



సహకారాలు అందిస్తామని తెలిపారు. మా ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించుటకు తెలంగాణ సర్వీస్ కమిషన్ ద్వారా నోటిఫికేషన్లు ఇచ్చి గతంలో మాదిరి ప్రశ్నా పత్రాల లీకేజీ సమస్యలు రాకుండా కమిషన్ ను కట్టుదిట్టంగా సరైన వ్యక్తులను నియమించామని తెలిపారు. నేడు పోలీస్ శిక్షణ పొంది ప్రజల్లోకి వెళ్తున్న 540 మంది సబ్ ఇన్స్పెక్టర్లు తమ విధులను కచ్చితంగా నిర్వహించాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని తెలిపారు. పోలీసులు క్రిమినల్స్ పట్ల కఠినంగా ఉండాలని, బాధితుల పట్ల ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. అలాగే సమాజంలో మహమ్మారి గా ఉన్న డ్రగ్స్ ని అరికట్టాలని ఆయన సూచించారు. దేశంలో తెలంగాణ శాంతి భద్రతలలో ముందంజలో ఉందని ఇటీవల కేంద్రం ప్రశంసించిందని అన్నారు. చెరువులు, కుంటలు ఆక్రమణకు గురవుతున్న క్రమంలో హైడ్రా స్పెషల్ టాక్స్ చేస్తున్న కూల్చివేత లు సక్రమమైనవని అదే నా ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు. మూసి పరివాహక ప్రాంతంలో తాత్కాలికంగా నివాసం ఉంటున్న వారికి వేరే చోట డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చి ఆ గృహాలను కూల్చివేస్తామని అన్నారు.మూసీ నదిని కేంద్ర ప్రభుత్వం సహాయంతో కాలుష్య రహితంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. పోలీసు పరేడ్ తో వందనం స్వీకరించారు. ఉత్తమ ట్రైనీలకు ట్రోఫిలను ముఖ్యమంత్రి తన చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సి.ఎం రిలీఫ్ ఫండ్ కు పోలీసు అధికారులు తమ ఒక రోజు వేతనం 11.06 కోట్లు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, డిజిపి డాక్టర్ జితేందర్, ఆర్.బి.ఆర్.ఆర్ అకాడమిక్ డైరెక్టర్ అభిలాషా భిష్ట్, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్‌తో ఏపీ డిప్యూటీ సీఎం భేటీ

మొదటి పేజీ తరువాయి...

వెంట పలువురు కాంగ్రెస్, జనసేన నేతలు పాల్గొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెలంగాణలో మున్నేరు వాగు.. ఏపీలో బుడమేరు పొంగి పొర్లాయి. మహోగ్రరూపం దాల్చిన మున్నేరు ఖమ్మంను ముంచెత్తగా.. బుడమేరు విజయవాడను ముంచేసింది. ఈ వరదలకు పదుల సంఖ్యలో ప్రాణ నష్టం సంభవించగా.. వేలాది మంది నిరాశ్ర యుల య్యారు. వేల కోట్లలో ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో వదర బాధితులకు అండగా తన వంతు ఆర్థిక సాయం ప్రకటించారు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. తన సొంత నిధుల నుంచి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెరి కోటి రూపాయలు విరాళం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. టీవల ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఏపీకి ప్రకటించిన రూ. కోటి విరాళానికి సంబంధించి చెక్కును అందజేశారు. అదే సమయంలో ముంపునకు గురైన గ్రామాలకు.. రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు పవన్. ఇక తెలంగాణకు సైతం కోటి విరాళం ప్రకటించిన పవన్.. బుధవారం నాడు ఆ విరాళానికి సంబంధించిన చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు.

## ములుగులోనే జాతీయ గిరిజన వర్సిటీ

మొదటి పేజీ తరువాయి...

రామప్ప వారసత్వ సంపద గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు ప్రపంచ దేశాలకు చాటి చెప్పే యజ్ఞం లో అన్ని శాఖలు భాగస్వామ్యం కావాలన్నారు మంత్రి సీతక్క. ఎక్కడ లోపల జరగకుండా అభివృద్ధి పనులు జరగాలని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా నా దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. సీతక్క ఎల్లపుడూ అందుబాటులోనే ఉంటారని, మంత్రి హోదాల్లో వున్నంత మాత్రానా దూరం అయినట్లు కాదన్నారు మంత్రి సీతక్క. ఈ సమస్య వచ్చినా సంప్రదించ వచ్చని, రామప్ప దేవాలయంతో పాటు, రామప్ప చెరువు, ఆ చుట్టు పక్క ప్రాంతాల ను అభివృద్ధి చేసుకోవాలన్నారు. రామప్ప చెరువు, దేవాలయంకి ఆటంకం కలిగించే అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వమన్నారు మంత్రి సీతక్క.



## 17న తెలంగాణ విమోచన దినోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం): తెలంగాణ విమో చన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది. నిజాం రాజు కబంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి 1948 సెప్టెంబర్ 17వ తేదీన విమో చనం కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించేవారు. ఒక్కో ప్రభుత్వ హయాంలో ఒక్కో పేరుతో నిర్వహించేవారు. విలీనం అని ఒకరు, విమోచనం ఇంకొకరు.. విద్రోహ దినం అని రకరకాల పేర్లతో పిలిచే వారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమైక్యత దినోత్సవంగా నిర్వహించింది. ప్రజా పాలన దినోత్సవంగా 17వ తేదీన నిర్వహిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆ రోజున మంత్రులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల్లో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే నేతల పేర్లను విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థల ఆఫీసులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేయాలి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ రాష్ట్రంలో 1945లో రైతుల తిరుగుబాటు ప్రక్రియ మొదలైంది. వెట్టి చాకిరీ, భగీలా, లెవీ విధానం, జాగీర్దార్లపై తిరుగుబాటు ప్రారంభమైంది. 1947లో భారత దేశానికి స్వాతంత్య్రం వచ్చింది. తెలంగాణ మాత్రం నిజాం పాలనలో మగ్గుతోంది. బ్రిటిష్ ఇండియాలో ఉన్న భూభాగాన్ని మాత్రమే బ్రిటిష్ వారు అప్పగించారు. సంస్థానాలు దేశంలో కలవాలా లేదా అనే నిర్ణయాన్ని వాటికే వదిలేశారు. దాంతో నిజాం రాజు భారతదేశంలో కలిసేందుకు అంగీకరించలేదు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చొరవతో నిజాం రాజు తొకముడిచారు. 1948 సెప్టెంబర్ 17వ తేదీన నిజాం రాజు కబంధ హస్తాల తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించేవారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది.

## కశ్మీర్ ప్రజలకు కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలు

శ్రీనగర్, సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం): జమ్ముకశ్మీర్ ఎన్నికల వేళ అక్కడి ప్రజలపై కాంగ్రెస్ పార్టీ హామీల వర్షం కురిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయబోయే ఐదు సంక్షేమ పథకాల వివరాలను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. దక్షిణకశ్మీర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాలొన్న ఆయన ఈ మేరకు ఐదు గ్యారెంటీలను ప్రకటించారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ఐదు లక్షల వడ్డీ లేని రుణం, ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి వ్యక్తికి 11 కిలోల ధాన్యం, కశ్మీర్ పండిట్ వలసదారులకు పునరావాసం, కుటుంబంలో మహిళా పెద్దకు నెలకు రూ.3,000 అందజేస్తామని తెలిపారు. ఈ ఐదు గ్యారెంటీల ప్రకటన నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు ఖర్గే. బీజేపీ చాలా మాట్లాడుతుందని, చర్యలు తీసుకునే విషయం వచ్చేసరికి ఏం ఉండదని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎంత ప్రయత్నించినా, కాంగ్రెస్- ఎన్‌సీ కూటమి బలహీనపడదని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఈ విషయం స్పష్టమైందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తుందనేది అబద్ధం అని ఆరోపించారు. గతంలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిన వాళ్లు, ఇప్పుడు ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. వాగ్దానం చేసిన పదేళ్లలో జమ్ముకశ్మీర్ లో లక్ష మందిని రిక్రూట్ చేసుకోలేనివారు, ఐదు లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారని మండిపడ్డారు. ఇక్కడి ప్రజల తరఫున స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్, ఎన్‌సీ పార్టీలు పోరాడుతున్నాయని తెలిపారు. అలాంటి పార్టీలను దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## సిక్కులను అవమానించేలా రాహుల్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం): అమెరికాలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. మూడు రోజుల పర్యట నలో భాగంగా అమెరికాలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వివిధ సభల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా భారతదేశంలో ప్రస్తుతం చోటు చేసుకున్న వివిధ పరిణామాలపై ఆయన ప్రసంగి స్తున్నారు. దేశంలో మత స్వేచ్ఛపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతుంది. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కొన్ని సిక్కు సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీలోని సోనియా గాంధీ నివాసం వద్ద సిక్కు సంఘాలు ఆందోళన చేపట్టాయి. తన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని ఆ యా సంఘాలు డిమాండ్ చేశాయి. యూఎస్‌లోని జార్జి టౌన్ యూనివర్సిటీలో విద్యార్థులతో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భారత్‌లో తలపాగాలు, కడియాలు ధరించేందుకు అనుమతిఉందా? అని సందేహం వ్యక్తం చేశారు. గురు ద్వారాలను సందర్శించేందుకు అనుమతిస్తారా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం దేశంలో ఇదే పోరాటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలపై పలు సిక్కు సంఘాలు మండిపడ్డాయి. అందులోభాగంగా బీజేపీకి అనుబంధంగా ఉన్న పలు సిక్కు సంఘాలు బుధవారం జన్‌పథ్ రోడ్డులోని సోనియా గాంధీ నివాసం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టాయి. ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను బద్దలు కొట్టేందుకు ఆందోళన కారులు ఈ సందర్భంగా ప్రయత్నించారు. వారి ప్రయత్నాలను పోలీసులు అడ్డు కున్నారు. ఇంకా రాహుల్ మాట్లాడుతూ..ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంక్ ఖాతాలను సీజ్ చేశారని తెలిపారు. బడా వ్యాపారులతో నరేంద్ర మోదీ కుమ్మక్కయ్యారని విమర్శించారు. ఎన్నికల వేళ.. కేంద్ర ఎన్నికల సంఘం సైతం ఇష్టారాజ్యంగా వ్యవహరించిందన్నారు. భారత్‌లో హక్కుల కోసం సంఘర్షణ కొనసాగుతుందని తెలిపారు. సిక్కులు తలపాగా ధరించే హక్కు సైతం లేదన్నారు. అమెరికా వేదికగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడ్డింది. విదేశాల్లో భారత్ పరువు మంటకలు పుతున్నారంటూ రాహుల్ గాంధీపై ఆ పార్టీ అగ్రనేతలు నిప్పులు చెరిగిన సంగతి తెలిసిందే. రాహుల్ వ్యాఖ్యలు సిక్కు సమాజాన్ని అవమానించే విధంగా ఉన్నాయంటూ ఆ పార్టీ సిక్కు సెల్ సభ్యులు ఆరోపించారు. ఈ క్రమంలో ఢిల్లీలోని 10 జన్‌పథ్‌లో ఉన్న రాహుల్ గాంధీ ఇంటిని వారు ముట్టడించారు. రాహుల్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి, నినాదాలు చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో వరద నష్టంపై నివేదిక

మొదటి పేజీ తరువాయి...

ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులతో కేంద్ర మంతి చౌహాన్ భేటీ అయ్యారు. వరద నష్టంపై ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి నివేదిక అందజేశారు. రోవైపు తెలుగు రాష్ట్రాల్లో వరద సాయం కింద రూ. 3,300 కోట్ల తక్షణ సాయన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సాయాన్ని వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపింది. ఇంకోవైపు ఈ వరద విపత్తుపై తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ఉద్యోగ సంఘాలు సైతం స్పందించాయి. టాలీవుడ్ పరిశ్రమకు చెందిన పలువురు నటీనటులు సైతం భారీగా ఆర్థిక సాయాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# వాడవాడల వినాయక నవరాత్రి ఉత్సవాలు



పద్మశాలిపురంలో ఏక దంతుణ్ణి దర్శించుకున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్



గణేష్ నగర్ బంగారు మైసమ్మ దేవాలయంలో గణనాదున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



మధువన్ కాలనీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశుడు పూజల్లో పాల్గొన్న డిసిపి చింతమనేని శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ నరేందర్

రాజేంద్రనగర్, సెప్టెంబర్11(ప్రభాత ఉదయం): రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలో వాడవాడలా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తిశ్రద్ధలతో భజనలు నిర్వహిస్తు న్నారు. ప్రతిరోజు సాయంత్రం పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రసాదాలను స్వీకరిస్తున్నారు. బుధవారం మైలార్ దేవ్ పల్లి లోని పలు వినాయక మండపాలను రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, మైలార్ దేవుపల్లి ఇన్స్పెక్టర్ పి నరేందర్ లు సందర్శించి పూజలు చేశారు. గణేష్ నగర్ బంగారు మైసమ్మ దేవాలయంలో వినాయకుని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. బాబుల్ రెడ్డి నగర్ లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గణనాధుని స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు.



బాబుల్ రెడ్డి నగర్ లో వినాయకుని దర్శించుకున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లో విగ్నేశ్వరుణ్ణి దర్శించుకున్న నజీర్ తదితరులు

### మధుబన్ కాలనీ లో...

మదుబన్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉత్తం, ఉపాధ్యక్షులు దినేష్, కిషోర్, ప్రధాన కార్యదర్శి కావటి వెంకటేష్, కోశాధికారి ఉదయ్, సభ్యులు చిన్న నాయుడు, నరసింహా, శివాజీ, వెల్ఫేర్ జనరల్ సెక్రెటరీ విజయ్, జాయింట్ సెక్రెటరీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ తహాశీల్దార్ బి. రాములుకు వినతి పత్రం అందచేస్తున్న మాల సంఘాల జేఏసీ నాయకులు

## ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించవద్దు

బుద్వేల్, సెప్టెంబర్11(ప్రభాత ఉదయం): ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించవద్దని , ఈ విషయమై తమ నిరసనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతూ బుధవారం మాల సంఘాల జేఏసీ నాయకులు రాజేంద్రనగర్ తహాశీల్దార్ బి. రాములు ను కలిసి వినతిపత్రం అందజేశారు . ఇదే విషయమై డిల్లీ లో బుధవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన, బహిరంగ సభ కొనసాగుతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 50 లక్షల మాలల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదన్నారు. రిజర్వేషన్లను వర్గీకరించాలనుకుంటే ఎస్సీ కుల గణన చేసిన తర్వాతే చేపట్టాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతం నుంచి 20 శాతానికి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు మంత్రి చంద్రశేఖర్, గొడుగు సంజీవ, కావలి అనంతరామ్, పంబాల రాజు, సునిగంటి పెంటయ్య పత్యార నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో నిర్మాణం చేస్తున్న పట్టించుకోరా ?

బుద్వేల్, సెప్టెంబర్11(ప్రభాత ఉదయం): శివరాంపల్లి న్యూ వీకర్ సెక్షన్ కాలనీలో ఖాళీగా ఉన్న 600 గజాల స్థలాన్ని వార్డు కమిటీ మాజీ సభ్యుడు చదును చేసి నిర్మాణాలు చేస్తున్నాడు . దీనిపై రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్ తో పాటు నాయకులు ఏం ప్రభాకర్ రెడ్డి లు రాజేంద్రనగర్ తహసిల్దార్ బి రాములు కు ఫిర్యాదు చేశారు. రోడ్డును కూడా కబ్జా చేశాడని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు . న్యూ వీకర్ సెక్షన్ కాలనీ ప్రజలకు ఆ స్థలాన్ని కమ్యూనిటీ హాల్ కోసం కేటాయిస్తే బాగుంటుందని గుర్తు చేశారు. కబ్జా చేస్తున్న వ్యక్తి తన కుటుంబ సభ్యుల పేరున గతంలో రెవెన్యూ అధికారుల చేత జీవో నెంబర్ 59 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలంలో ఇల్లు నిర్మించుకున్నారని, అది కాకుండా పక్కనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో కూడా అవే పత్రాలను చూపుతు ప్రహరీ గోడ నిర్మించి గేటు పెడుతున్నాడన్నారు. ఒకవేళ గతంలో సదరు వ్యక్తి 59 జీవో ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకుంటే అక్కడ నిర్మాణాలు ఉండాలి కదా అని ప్రశ్నించారు. అయితే ఖాళీగా ఉన్న స్థలంలో ప్రస్తుతం సాంబ ఆంజనేయులు అనే వ్యక్తి నిర్మాణాలు చేస్తున్నాడని వారు చెబుతున్నారు.



తప్పుడు పత్రాలు చూపి ప్రహరీ నిర్మించి గేటు పెడుతున్న ప్రభుత్వ స్థలం

### తహాశీల్దార్ స్థలాన్ని పరిశీలించి కాపాడాలి: ఎం ప్రభాకర్ రెడ్డి :

శివరాంపల్లి న్యూ వీకర్ సెక్షన్ కాలనీలో సాంబ అంజనేయులు అనే వ్యక్తి ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేస్తున్నాడు. ఆయన జీవో నెంబర్ 59 ప్రకారం చేసుకున్న రిజిస్ట్రేషన్ కు సంబంధించి మూడంతస్తుల భవనం ను ఇప్పటికే నిర్మించుకున్నాడు. పక్కనే ఖాళీగా ఉన్న స్థలంలో ఇప్పుడు నిర్మాణాలు చేస్తున్నాడు. తహాశీల్దార్ నిర్మాణం చేస్తున్న స్థలం... సాంబ ఆంజనేయులు వద్ద ఉన్న పత్రాలకు సంబంధించిన స్థలం హద్దులు ఒకటేనా అని పరిశీలించాల్సిన అవసరం ఉంది . దీనిపై తహాశీల్దార్ స్పందించకపోతే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కలిసి ఫిర్యాదు చేస్తాం అని తెలిపారు.



మార్కండేయ నగర్ లో నెలకొల్పిన విఘ్నేశ్వరుడు వద్ద పూజల్లో పాల్గొన్న బిఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి

## ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

### బిఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి
### మార్కండేయ నగర్‌లో గణేష్‌ను దర్శించుకున్న కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం): భక్తితోనే మానవునికి ముక్తి లభిస్తుందని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కార్తీక్ రెడ్డి అన్నారు. బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్, మోహన్ రెడ్డి నగర్, సాయి బాబా నగర్, బాబుల్ రెడ్డి నగర్, ప్రగతి కాలనీ, మైలార్ దేవ్ పల్లి, పల్లె చెరువు, లక్ష్మి గూడ, పద్మ శాలి పురం ప్రాంతాలలోని మండపాలలో కొలువు దిరిన గణనాధులకు కార్తీక్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దైవ చింతనతోనే మనస్సుకు ప్రశాంతత ఉంటుందన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో అనందంగా జీవించేలా చూడాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండేలా గణపయ్యను వేడుకున్నట్లు తెలిపారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్, సోమ శ్రీనివాస్ గుప్తా, అక్కెమ్ రాఘవేందర్ యాదవ్, బండ రాజేష్ యాదవ్, నోముల రాము యాదవ్, గుమ్మడి కుమార్, మైసి రెడ్డి, వై. భాస్కర్, వీడేం రమేష్, శ్రీనివాస్, నవీన్, మధు గౌడ్,కార్తీక్ ముదిరాజ్, చింటు రెడ్డి, విజయ్ యాదవ్, సురేష్, మల్లేష్, విజయ్ మాల్యా, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.



వరద బాధితులకు ప్రభుత్వ ఉద్యోగుల తోడ్పాటు

## వరద బాధితులకు అండగా ప్రభుత్వం ఉద్యోగులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా పొడుస్తున్న భారీ వర్షాలతో బారి విపత్తులకు సర్వం కోల్పోయిన నిరాశ్రయులకు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఒకరోజు బేసిక్ పే ప్రభుత్వానికి ఇవ్వడాన్ని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉద్యోగ జేఏసీ బుధవారం హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉద్యోగులు, వెటర్నరీ యూనివర్సిటీ ఉద్యోగులు, హార్టికల్చర్ యూనివర్సిటీ ఉద్యోగులు , వాలంటరీ ఉద్యోగులు ,అపార్ట్ ఉద్యోగులు , ఎస్ టి ఓ ఉద్యోగులు, ఎమ్మార్వో ఆఫీస్ ఉద్యోగులు ,ఇటిసి ఉద్యోగులు, ఇతర సంస్థల ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ మారం జగదీష్ , జనరల్ సెక్రెటరీ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్ , ఏలూరు శ్రీనివాస్ లకు మద్దతుగా నిలవడం సంతోషకరంగా ఉందిని జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జేఏసీ చైర్మన్ రాజేంద్రనగర్ ఎం శ్రీనివాస్ యాదవ్, తాత్కాలిక జేఏసీ చైర్మన్ రాజేంద్రనగర్ జెఏసి కన్వీనర్ ఎస్ యాదయ్య ముదిరాజ్, రాజేంద్రనగర్ పెన్షనర్స్ అసోసియేషన్ అంజయ్య గౌడ్ లు పాల్గొన్నారు.



పోషక పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

## పిల్లలకు తల్లిదండ్రులు పోషక ఆహారాలను అందజేయాలి: మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం) పిల్లలకు తల్లిదండ్రులు విధిగా పోషకాహారం అందజేయాలని బాబు రెడ్డి నగర్ మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. బుధవారం మైలారం దేవ్పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ 2వ కేంద్రం లో పోషణ్ పక్వాడా(పోషణ పక్షం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ హాజారయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... మహిళలు, గర్భిణీలు, కిశోర బాలికల్లో ఉన్న రక్తహీనత శాతాన్ని తగ్గించేందుకు అంగన్వాడి టీచర్లు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా, బి ఆర్ ఎస్ నాయకులు అక్కం రఘు యాదవ్, బండ రాజేష్ యాదవ్, కిషోర్, సిడిపిఓ కవిత, సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీ టీచర్ అనిత, మాధవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




బన్సీలాల్ నగర్‌లో ప్రతిష్టించిన రైడర్ గణేష్ ను దర్శించుకుంటున్న భక్తులు


## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించేలా రైడర్ గణేష్ మండపం

బుద్వేల్, సెప్టెంబర్11(ప్రభాత ఉదయం) : ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తూ బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుద్వేల్ బన్సీలాల్ నగర్ లో రైడర్ గణేష్ ఆకారంలో వినాయకుని ప్రతిష్టించారు . వినాయకుడికి రైనెక్స్ జాకెట్, పాయింట్ దరింపజేశారు. చేతిలో హెల్మెట్ పట్టుకొని ...నా తల పోతే వేరొక తల పెట్టుకోవడానికి నాకు అవకాశం ఉండింది ....మీకు ఆ అవకాశం లేదని తెలుపుతూ ఇక్కడ వినాయకుడు భక్తులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి ఒక్కరు వాహనాలు నడిపించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించే విధంగా బన్సీ లాల్ నగర్ లోని మండపంలో వినాయకుని ప్రతిష్టించారు . హైదరాబాద్ బైకర్స్ క్లబ్ సభ్యుడైన కిషోర్ ఆధ్వర్యంలో ఈ మండపం ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి రైడర్ గణేష్ మండపానికి హైదరాబాద్ బైకర్స్ క్లబ్ కు చెందిన 50 మంది రైడర్స్ వచ్చి గణేశుని పూజించి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. నిమజ్జనం రోజున వినాయకుడి చేతిలోని హెల్మెట్ ను వేలం వేయడం జరుగుతుందని నిర్వాహకుల్లో ఒకరైన రంజన్ తెలిపారు.

## రాజేంద్రనగర్ విద్యుత్ కార్యాలయంలో ఘనంగా విగ్నేశ్వరుడి పూజలు

### వేలంపాటలో లడ్డు దక్కించుకున్న కాంట్రాక్టర్ రాజారాంరెడ్డి
### భక్తులకు అన్నదాన కార్యక్రమం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుడు కి పూజలు ఘనంగా బుధవారం విఘ్నేశ్వరుడు లడ్డూ వేలంపాట లో కాంట్రాక్టర్ రాజారాం రెడ్డి 40, 101 రూపాయలకు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో సిబ్బంది ,సందీప్ రెడ్డి , కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శివరాంపల్లి లోని విద్యుత్ కార్యాలయంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడి వద్ద వేలంపాటలో లడ్డు దక్కించుకున్న కాంట్రాక్టర్ రాజారాంరెడ్డి



కాటేదాన్ విద్యుత్ సెక్షన్లో నెలకొల్పిన విగ్నేశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న ఉద్యోగులు

## కాటేదాన్ విద్యుత్ సెక్షన్‌లో ఘనంగా విఘ్నేశ్వరుడి పూజలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఉద్యోగులు సిబ్బంది నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు రాజారాం , విజయ్ , రాములు , కృష్ణారెడ్డి, శివారెడ్డి,సురేష్ , రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ రోజు పత్తి కుంటలో భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు



పత్తి కుంట వద్ద నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్



పత్తి కుంట వద్ద వినాయక నిమజ్జనంతో రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో

బుద్వేల్, సెప్టెంబర్11(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ పత్తికుంట లో 5వ రోజు బుధవారం వినాయక నిమజ్జనాలు జోరుగా సాగాయి . సుమారు 100 వినాయక విగ్రహాలను పత్తికుంటలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. నిమజ్జన ఏర్పాట్లను రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ దగ్గరుండి పర్యవేక్షించారు. రాజేంద్రనగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో బందోబస్తును పరిశీలించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ వై శ్రీధర్, సభ్యులు నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.



పత్తి కుంటలో వినాయక నిమజ్జనాలు దగ్గరుండి చేస్తున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ వై. శ్రీధర్

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

## ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గంటా కవితా దేవి

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం)విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చే విధంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను త్వరగా పరిష్కరింప చేస్తానని గద్వాల కోర్టు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గంటా కవితాదేవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గంటా కవితాదేవి సందర్శించారు. పాఠశాలలోని పరిస్థితులు బాగాలేవని తమ దృష్టికి రావడంతో పాఠశాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె అన్ని తరగతి గదులను, వంటశాలను, పరిసర ప్రాంతాలను, విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిశీలించారు. పాఠశాలలో పాముల భయం, తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు, తరగతి గదుల కొరత, కిటికీలకు మెష్ లు,పడుకోవడానికి వసతులు లేవని, తెలుగు, హిందీ, పి.ఇ.టి ఉపాధ్యాయులు ఎ.ఎన్.ఎం లు లేరని విద్యార్థులు తమ సమస్యలను న్యాయమూర్తికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాఠశాలలో మౌలిక సదుపాయాల పరిస్థితులను బాగు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో పాములు సంచరించడం, ఇతర సమస్యలు ఎక్కువగా ఉండటంతో, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భద్రత, పరిశుభ్రత, పాఠశాల వాతావరణం మెరుగుపరచడంలో అన్ని చర్యలూ చేపట్టాలని, త్వరలోనే పాఠశాలకు సురక్షితమైన వాతావరణం కల్పిస్తామని విద్యార్థులకు భరోసా కల్పించారు. విద్యార్థులు భయపడకుండా ఉన్నతంగా చదువుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శేషన్న, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న గద్వాల కోర్టు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి



వాటర్ ట్యాంకును పరిశీలిస్తున్న జడ్జి గంట కవితా దేవి



## గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం) కెపిహెచ్బి రోడ్ నెంబర్ -2 , ధనలక్ష్మి సెంటర్ చత్రపతి ధర్మ రక్షణ సేన ఆధ్వర్యంలో గణేష్ చతుర్థి ఉత్సవాల కమిటీ, బిజెపి బాలాజీ నగర్ ప్రధాన కార్యదర్శి కె. వేణుగోపాల్ ఆహ్వానం మేరకు విఘ్నేశ్వరుని పూజ, అన్నదాన కార్యక్రమములో కూకట్‌పల్లి జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సిహెచ్ చరణ్ తేజ, హరీష్, జగన్, కృష్ణారెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## కిశోర బాలికలు ఉన్నత చదువులకు ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం)14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల కిషోర్ బాలికలకు ఆరోగ్యం, భద్రత, సాధికారతపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సిడిపిఓలు, ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, వైద్య శాఖ, సఖి సెంటర్ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ... జిల్లాలో విద్య ఆరోగ్యం భద్రత విషయాలలో కిశోర బాలికలు సామాజికపరంగా చాలా వెనుకబడి ఉన్నారని, వారిని అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిబ్బంది అందరూ నిబద్ధతతో పనిచేసి గ్రామాలలోని కిశోర బాలికలకు చదువు పట్ల ఆసక్తి కల్పించాలని, ఉన్నత చదువులకు ప్రోత్సహించాలని, బాల్య వివాహాలను అరికట్టే విధంగా, సామాజికంగా ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి చైతన్యవంతులు చేయాలన్నారు. ఇందుకుగాను గ్రామాలలో కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి ట్రైనర్ లచే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి డబ్ల్యు ఓ సుధారాణి, జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, అడిషనల్ డిఆర్డిఓ నరసింహులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీరంగూడలో రాక్ చర్చ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రైస్తవ ఆధ్యాత్మిక పుస్తక ప్రదర్శన ను ప్రారంభిస్తున్న క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

## రాక్ చర్చ్ బీరంగూడలో క్రైస్తవ ఆధ్యాత్మిక పుస్తక ప్రదర్శన

భీరంగూడ,సెప్టెంబర్11(ప్రభాత ఉదయం): బీహెచ్ఈఎల్ పరిధిలోని రామచంద్రపురం బీరంగూడ కమాన్ దగ్గర మల్లికార్జున ఫంక్షన్ హాల్ రాక్ చర్చ్ ఆధ్వర్యంలో చెన్నై వారి బ్యూటిఫుల్ బుక్స్ క్రైస్తవ ఆధ్యాత్మిక పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను బుధవారం క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ప్రాంత సీనియర్ పాస్టర్ ఏసు పాదం భక్తులనుద్దేశించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లెమన్ ఎవంజలికల్ సంఘ పాస్టర్ అబ్రహం పాల్గొన్నారు. ఏసుక్రీస్తు యొక్క దివ్యమైన బోధలను ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచడం సంతోషకరమన్నారు. మానవ హృదయానికి నెమ్మది, శాంతిని కలిగించే చక్కని పుస్తకాలను అందుబాటులో ఉంచారన్నారు. బైబిల్‌లతో పాటు, చక్కని క్రిస్టియన్ గిఫ్ట్ ఐటమ్స్, చిల్డ్రన్ స్టోరీ బుక్స్ ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి. కొన్ని వేల పుస్తకాలు చదువరులను ఆకర్షిస్తున్నాయి. ఈ శ్రేష్టమైన సదవకాశం చుట్టుపక్కనున్న భక్తులందరూ వినియోగించుకోవాలని రాక్ చర్చ్ పాస్టర్ ఎం. యేసు పాల్ తెలిపారు.



పుస్తక ప్రదర్శన ను తిలకిస్తున్న దీపక్ జాన్

## పెద్ద తూప్రా గ్రామంలో ఘనంగా గణనాథుని పూజలు

శంషాబాద్,సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా గ్రామంలో బొగ్గుల వారి వినాయక మండపంలో ఏర్పాటు చేసిన గణనాథునికి బుధవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పెద్ద తుప్పుర గ్రామపంచాయతీ మాజీ సభ్యుడు బొగ్గుల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు. బొగ్గుల సురేష్ గౌడ్ రమాదేవి దంపతులతో పాటు బొగ్గుల కృష్ణయ్య గౌడ్. బొగ్గుల శ్రీనివాస్ గౌడ్. బొగ్గుల లక్ష్మీనారాయణ గౌడ్. బొగ్గుల జైపాల్ గౌడ్. ప్రవీణ్ గౌడ్. చందు గౌడ్. వేణు గౌడ్. సాయి గౌడ్ జయంత్. గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెద్ద తుప్రలో నెలకొల్పిన గణేశుడికి పూజలు చేస్తున్న భక్తులు

# పెద్ద గోల్కొండ పంచాయతీ ముద్దు మున్సిపాలిటీలో విలీనం వద్దు



మున్సిపాలిటీలో తన గ్రామాన్ని విలీనం చేయవద్దని నిరసన వ్యక్తం చేస్తున్న పెద్ద గోల్కొండ గ్రామస్తులు



తమ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయవద్దని కలెక్టర్ శశాంక్ కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

శంషాబాద్,సెప్టెంబర్ 11( ప్రభాత ఉదయం) గ్రామీణ ప్రాంతంగా ఉన్న పెద్ద గోల్కొండ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయడానికి వ్యతిరేకిస్తూ ఆ గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు ప్రజలు జిల్లా కలెక్టర్ శశాంక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ కామునిబాయి లక్ష్మయ్య. కామునివాయి సునీత. మాజీ ఎంపీటీసీ గడ్డమీద యాదగిరి. బిజెపి నాయకుడు ఆనేగోనే భాస్కర్ గౌడ్ తదితరులు బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్. జిల్లా పంచాయతీ అధికారిని కలసి వినతి పత్రం అందజేశారు. శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నదని గ్రామీణ ప్రాంతాన్ని ఏకంగా మున్సిపాలిటీలో విలీనం చేస్తే ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని వారు తెలిపారు. పెద్ద గోల్కొండ ప్రాంతం పూర్తిగా గ్రామీణ వాతావరణం లో ఉన్నందున మున్సిపాలిటీలో విలీనం చేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. గ్రామాన్ని గ్రామపంచాయతీ గానే కొనసాగిస్తే ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని మౌలిక వసతులు అందే అవకాశం ఉంటుందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.

# అనుదినం ప్రార్థనలు చేయాలి: పాస్టర్ జే పి పాల్



బైబిల్ సందేశాలను అందచేస్తున్న పాస్టర్ జే పి పాల్



ఆరాధన లో నడిపిస్తున్న సిస్టర్ ఎస్ యేసుమణి



శుభాలు తెలియచేస్తున్న సిస్టర్ లీనా కుమారి దేవదాస్



సాక్ష్యం చెబుతున్న పాస్టర్ సామ్యూల్ రాజ్

బుద్వేల్, సెప్టెంబర్11(ప్రభాత ఉదయం): దైవ సేవకులు, విశ్వాసులు సమస్త మానవాళి కోసం అనుదినం ప్రార్థన చేసేవారై ఉండాలని పాస్టర్స్ ఫెలోషిప్ కోశాధికారి, అత్తాపూర్ క్రిస్టియన్ ఫెయిత్ సెంటర్ పాస్టర్ జాలిగం పరమేశ్వర్ పాల్ (జేపి పాల్) అన్నారు . బుధవారం కాటేదాన్ ఆనంద్ నగర్ లో గల షాలేం ప్రేయర్ హౌస్ లో రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గ సభ్యుడు పాస్టర్ పాల్ దేవరాజ్ అధ్యక్షతన జరిగిన ప్రార్థనా యోధుల సమావేశంలో పాస్టర్ జేపీ పాల్ బైబిల్ సందేశాలను అందజేశారు . దేవుడు చేసిన మేలులను గుర్తు చేసుకుంటూ, భయభక్తులు కలిగి, నిష్కపటము గల హృదయ ముతో యేసయ్యను వెతికే వారిగా ఉండాలన్నారు. బైబిల్ గ్రంథంలో యోబు తన స్నేహితుల కోసం ప్రార్థన చేసినప్పుడు యోహెూవా దేవుడు అతని క్షేమ స్థితిని మరల అతనికి దయచేశాడన్నారు. యోబు కు రెండింతల ఆశీర్వాదాలు దేవుడు అనుగ్రహించాడన్నారు. యేసయ్యకు కన్నీటి ప్రార్థన చేసినప్పుడు ఆయన మన మనవులను అంగీకరించి వాటికి సమాధానం కలగజేస్తాడన్నారు . అందుకే దైవ సేవకులు , విశ్వాసులైన వారు ఇతరుల క్షేమం కోసం ప్రార్థన చేసేవారిగా ఉండాలన్నారు. అప్పుడే వారికి ఆశీర్వాదాలు లభిస్తాయన్నారు. ప్రార్థన యోధుల సమావేశంలో పాస్టర్ గుంటి డానియల్, సిస్టర్ ఎస్ యేసుమణి లు ఆరాధనలో నడిపించారు. దేవుడు చేసిన గొప్ప కార్యములను పాస్టర్ సామ్యూల్ రాజు, పాస్టర్ జాన్ బైరోస్, పాస్టర్ డి. ఆనంద్ పాల్, పాస్టర్ అభి శ్యాంసన్, బ్రదర్ డానియెల్ లు సాక్షాల రూపంలో వివరించారు. వారి కోసం పాస్టర్ కిష్టాఫర్ ప్రార్థన చేశారు. ఆనంద్ నగర్ లోని షాలేమ్ ప్రేయర్ హౌస్ కి చెందిన సిస్టర్ సిహెచ్ లీనా కుమారి దేవదాస్, పాస్టర్ సిహెచ్ దినకర్ ల ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె. సుందర్ పాల్, బైబిల్ సందేశాలను అందజేసిన పాస్టర్ జాలిగం పరమేశ్వర్ పాల్ , పాస్టర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పాస్టర్ సునీల్ సామ్యూల్, సమావేశానికి అధ్యక్షత వహించిన పాస్టర్ పాల్ దేవరాజ్ లను సన్మానించారు. ఆనంద నగర్ లోని షాలేమ్ ప్రేయర్ హౌస్ కోసం ప్రార్థన చేయాలన్నారు. అనంతరం అందరూ కలిసి ప్రేమ విందులో పాల్గొన్నారు. అంతకు ముందు సిస్టర్ పద్మ, సిస్టర్ కవిత, సిస్టర్ సునీత, సిస్టర్ లీనా కుమారి లు ప్రార్థనలు చేశారు. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రార్థనలు చేసే దైవ సేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో శేరిలింగంపల్లి ప్రజలకు చెప్పాలి

## బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరిక పూడి గాంధీ కి పిఏసి చైర్మన్ గా అవకాశం ఇవ్వడంపై గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్పందిస్తూ ప్రతిపక్ష పార్టీకి ఇవ్వాల్సిన పీఏసీ చైర్మన్ పదవి కాంగ్రెస్ కండువా కప్పుకొని అధికార పార్టీలో చేరిన ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీకి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే గాంధీ పదవి కాంక్షతో మాట్లాడుతున్న మాటలు విడ్డూరంగా ఉన్నాయని అన్నారు. పదవి కోసం పార్టీలు మార్చి రంగులు మార్చే ఊసరవెల్లిలా తయారయ్యారని దుయపట్టారు. పీఏసీ పదవి రాకముందు కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన పీఏసీ పదవి రాగానే ప్రతిపక్షంలోనే ఉన్నానని, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పలేదని దేవుని శాలువా కప్పాడని మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత ఎమ్మెల్యే సమావేశాలలో గాని మీడియా సమావేశంలో గానీ కాంగ్రెస్ కండువా కప్పుకున్నప్పుడు మరి ఏ పార్టీలో ఉ న్నాడనుకోవాలో ఎమ్మెల్యే చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అధికారకాంగ్రెస్ పార్టీలో ఉన్నాడో లేక ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలో ఉన్నాడో శేరిలింగంపల్లి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అభివృద్ధి పేరు మీద అక్రమ సంపాదన కొరకు, అక్రమంగా కూడా పెట్టిన ఆస్తులను కాపాడుకోవడం కోసం పార్టీలు మారడం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు.



చిన్నారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న బెంగాలీ సమితి అధ్యక్షులు దీపంకర్తో

# బెంగాలీ సమితి ఆధ్వర్యంలో బాలికలకు దుస్తులు పంపిణీ

చార్మినార్, సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం) తెలంగాణ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో దూద్ బౌలిలోని ఆశ్రిత హెూంలో బాలికలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బెంగాలీ సమితి ప్రెసిడెంట్ దీపంకర్తో మాట్లాడుతూ... విద్యార్థుల విద్యాభివృద్ధికి సమితి తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జెడ్ పి టి సి పొగాకు విశ్వేశ్వర్

కొత్తకోట, సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో మాజీ జడ్పి వైస్ చైర్మెన్ వామన్ గౌడ్,మాజీ జడ్పిటీసి పొగాకు విశ్వేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని సీయోను ఎంబి చర్చిలో బి ఆర్ ఎస్ నేత జపాన్ కుమార్తె పుష్పలత వివాహం ప్రసన్న కుమార్ తో జరిగింది. ఈ వేడుకల్లోమాజీ సీడిసి చైర్మెన్ బీసం చెన్నకేశవ రెడ్డి,ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,మున్సిపల్ కౌన్సిలర్లు పద్మ అయ్యన్న,ఖాజ మైనోద్దీన్,కో అప్షన్ సభ్యులు వసీం ఖాన్, బి ఆర్ ఎస్ నేతలు కిరణ్ మాదిగ,మంద ప్రశాంత్,వికాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శించిన నాయకులు

దేవరకద్ర (చిన్న చింతకుంట) సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి నాయకులు నివాళులు అర్పించి ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించిన వారిలో కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొత్తకోట మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జ్యోతి సూపర్ మార్కెట్ యజమాని సురేష్, కనయపల్లి కృష్ణయ్య లు ఉన్నారు.

# మిలాద్ ఉన్ నబి ప్రదర్శనల గోడ పత్రికలు విడుదల

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం) మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 16న మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించాలని మార్కాజ్ మిలాద్ కమిటి జిల్లా అధ్యక్షులు మహ్మద్ షఫి ఉల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిలాద్ ఉన్ నబి ప్రదర్శనల గోడ పత్రికలను బుధవారం గద్వాల పట్టణంలో మస్జీద్ ఏ అన్వర్ మస్జీద్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15న ఆదివారం రాత్రి గద్వాల పట్టణంలోని మస్జీద్ ఏ ఆన్వార్ లో మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ప్రారంభమవుతాయని, 16వ తేదిన నల్లకుంట లోని ప్రభుత్వ షాదిఖానలో జల్సా కార్యక్రమం నిర్వహించి, అక్కడ నుంచి ఒంటెల పేట మస్జీద్ వరకు ఊరేగింపు కొనసాగనున్నట్లు తెలిపారు. మిలాద్ ఉన్ నబి వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హజరత్ సయ్యద్ షా, సుల్తాన్ మోహీద్దీన్ ఖాద్రీ, పారక్ పాష, ఎస్.పాష, సమీర్, తజముల్, చాంద్ పాష, నూర్ సలాం, ఉస్మాన్ , మహముద్, సలీం ప్యారేమియా, రజాక్, ఆహ్మద్, మస్జీద్ పెద్దలు, మత పెద్దలు పాల్గోన్నారు.



# గ్రామాలలో అన్ని మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుంది: జిల్లా కలెక్టర్ సంతోష్

## చిన్నోనిపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే

## పునరావాస కేంద్రంలో అన్ని వసతులు కల్పిస్తాం

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11(ప్రభాత ఉదయం) గ్రామాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ బి యం సంతోష్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి ముంపుకు గురైన గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామాన్ని అలాగే ధరూర్ మండలం నాగర్ దొడ్డి గ్రామాలను సందర్శించారు. జిల్లాలో గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షానికి ముంపుకు గురైన చిన్నోనిపల్లి, నాగర్ దొడ్డి గ్రామ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముంపుకు గురైన 250 మందికి రూ.16,500 చొప్పున నష్టపరిహారం వారం రోజులలో అందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. నిర్వాసితులందరూ ఆర్ %౦% ఆర్ సెంటర్ కు వెంటనే షిఫ్ట్ కావాలని సూచించారు. ఇట్టి పునరావాస కేంద్రంలో పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని రెండు నెలలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. రోడ్లు, త్రాగునీరు, విద్యుత్తు తదితర సదుపాయాలను రెండు రోజులలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పునరావాస కేంద్రంలో కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి డబ్బులు విడుదల చేసి అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు. పునరావాస కేంద్రంలో అందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటుతో పాటు హెల్త్ క్యాంపులు నిర్వహించి అందరికీ మెరుగైన చికిత్సలు అందించడం జరుగుతుందని అన్నారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న గృహాలను ఇంటింటికి తిరిగి కలెక్టర్ పరిశీలించారు. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గ్రామాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు చేపడతామన్నారు. నాగర్ దొడ్డి గ్రామంలో ఆర్ %౦% ఆర్ సెంటర్ ను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రాజెక్టు కోసం గ్రామస్తులు త్యాగం చేయాల్సి ఉంటుందని, రాబోవు రోజులలో ప్రాజెక్టు ద్వారా సాగు, త్రాగునీరు అందించి పాలమూరు జిల్లాలో వలసలు నివారించి ఇతర రాష్ట్రాల నుండి మన జిల్లాకు పనులకు వచ్చే విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. చిన్నోనిపల్లి ప్రాజెక్టు పనులు గతంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిందని, ముంపుకు గురైన కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యవసాయంపై ఆధారపడిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం తరఫున ఆదుకోవడం జరుగుతుందన్నారు. వచ్చే ఆరు నెలలో రావలసిన అన్ని ఫలాలు, ఇండ్లు, షిఫ్టింగ్ చార్జీలతో పాటు ఆర్థిక సాయం ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఆర్ %౦% ఆర్ సెంటర్ లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని, అధికారులందరూ ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, ఇరిగేషన్ ఈ ఈ రహీముద్దీన్, ఎలక్ట్రిసిటీ ఎస్ ఇ భాస్కర్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ సరితారాణి, ఎంపీడీవో చెన్నయ్య, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గ్రామంలో సమస్యలు పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.